## బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా స్థాయిలో అధికారికంగా నిర్వహించాలి

**శామీర్‌పేట, మార్చి 28, ప్రభాతవార్త**

భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా స్థాయిలో అధికారికంగా శామీర్‌పేట మండల కేంద్రంలో నిర్వహించాలని శామీర్‌పేట మండల దళితసేన అధ్యక్షులు వజ్జల మురళి కోరారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి.వినోద్‌కు మార్చ్ జిల్లా కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు వి.మురళి తెలిపారు. ప్రతి ఏటా ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరుపుకోవటం జరుగుతుందన్నారు. ఈ సారి జిల్లా స్థాయిలో శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించటానికి ప్రభుత్వం కోరుతున్నట్లు, జిల్లా కలెక్టర్‌ను, జిల్లా సంబంధిత అధికారులను కోరుతున్నట్లు వి.మురళి పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## విద్యార్థులకు మెడిటేషన్‌తో మనసు ప్రశాంతత : ప్రిన్సిపల్

**శామీర్‌పేట, మార్చి 28, ప్రభాతవార్త**



విద్యార్థులకు మెడిటేషన్‌తో మనసు ప్రశాంతత ఉంటుందని, మూడు రోజుల పాటు ఈ మెడిటేషన్ కార్యక్రమం ఉంటుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట) శామీర్‌పేట ప్రిన్సిపల్ డాక్టర్ ఇషత్ పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేటలోని ఆ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో హాట్ ఫుల్ నెస్ ట్రైనర్ రిటైర్డ్ అధికారి కె.ఎస్. పి.రావు, ఎంఎస్ఎన్ రెడ్డి, సిహెచ్ ప్రశాంతి, జెవి లక్ష్మి,పలువురు ఈ కళాశాలకు విచ్చేసి విద్యార్థులతో మెడిటేషన్ చేయించటం జరిగిందన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత, ఉల్లాసంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉంటారని మెడిటేషన్ చేయటం వల్ల అన్ని రకాలుగ ఉపయోగం ఉంటుందన్నారు. క్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల నోడల్ అధికారి,డిఆర్‌డిఓ సాంబశివరావు, పాల్గొన్న అధికారులు

## ఎన్నికల్లో యువత వంద శాతం ఓటు వేసేలా స్వీప్ కార్యక్రమాలు

**ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి,డిఆర్‌డిఓ సాంబశివరావు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త**

ఎన్నికల్లో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో కోర్ కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ నోడల్ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్వీప్ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యచరణ పకడ్భంధీగ అమలు చేయాలన్నారు. ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృత్తంగ ప్రచారం చేయాలని ఓటు ప్రాముఖ్యతను తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. యువత వంద శాతం ఓటు వేసేలా, స్వీప్ ద్వారా 18సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి, యువత ఓటరుగా నమోదు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలో భాగంగ భాగస్వామ్యులను చేసేలా ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని సూచించారు. డబ్బు, మద్యం, బహుమతులు ఎన్నికల వేళ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండ నిష్పక్షపాతంగ అభ్యర్థులను ఎన్నుకున్నట్లైతే తిరిగి వారి నుంచి మనం మంచి సేవలు ఆశించవచ్చన్న విషయాన్ని యువ ఓటర్లకు తెలియజేయాల్సిన కనీస బాధ్యత అని అన్నారు. సి విజిల్ యాప్ ద్వారా పిర్యాదులు చేయటం ద్వారా వంద నిమిషాల్లో ఫిర్యాదులను పరిష్కరించటం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ద్వార కూడ ఓటు హక్కుపై అవగాహన కల్పించే విధంగ ప్రసారాలు చేయవచ్చున్నారు. ప్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛుత, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజలను చైతన్యం చేయటం జరుగుతుందని నోడల్ అధికారి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ కృష్ణారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన పూజలు ప్రారంభం



బొక్కోనిగూడలో హోమపూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ సంగీత ప్రభాకర్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన పూజలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, దీక్షాధారణ, మూర్తి సంస్కారము, మంటప దేవతా ఆవాహన, సాయంత్రం యాగశాల ప్రవేశంచ మంటప దేవతా పూజలు, ప్రతిష్టామూర్తుల ఊరేగి ంపు, అగ్నిప్రతిష్ట, జలాధివాసము, స్థాపిత యాగశాల హారతి, దేవతా హవనము నిర్వహించారు. వేదపండితులు అర్చకుల బృందంతో ఇక్కడ మంత్రోచ్చారణాల మధ్య ప్రతిష్టాపన పూజలు చేస్తున్నారు. మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డితో పాటు బొక్క జంగారెడ్డి, అశోక్‌రెడ్డి దంపతులు హోమంలో పాల్గొని పూజలు చేశారు. వి గ్రహ ప్రతిష్ట సందర్భంగా కాషాయం జెండాలు, హనుమాన్ ప్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు స్వాగతం పలుకుతున్నారు. చౌరస్తాలో స్వాగత తోరణం, మైక్ ఏర్పాటు చేయగా అలంకరించి ప్లెక్సీలు నెలకొల్పి ప్రచారం చేస్తున్నారు.

## సుద్ద గుంతలో పడి వ్యక్తి మృతి

**పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:** సుద్ద గుంతలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామానికి చెందిన బోయిని గోపాల్ ( 34) అతడి అన్న బోయినిశ్రీనివాస్ ఇద్దరు కలిసి బుదవారం మారెపల్లి శివారులో గల వారి వ్యవసాయ పొలంలో కట్టెలు కొట్టడానికి వెళ్ళారు. సాయంత్రం పని అయి పోయినతరువాత బోయిని గోపాల్ స్నానం చెద్దామని పక్కనే ఉన్నటువంటి తాండూరు పట్టణానికి చెందిన ఆసీఫ్ అనే వ్యక్తికి సంబందించిన సుద్ద గుంతలోకివెళ్ళాడు, ఎంతటికి గోపాల్ తిరిగి రాకపోవడంతో అతడి తండ్రి హన్మప్ప, అన్న శ్రీనివాస్ కలిసి సుద్ద గుంత దగ్గరికి వెళ్ళి వెతకగా అతడి ఆచూకిలభ్యం కాలేదు. దీంతో ఇట్టి విషయము కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు తెలుపగా అందరు కలిసి వెతకగా గురువారం 6 గంటల ప్రాంతంలోగోపాల్ మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి హన్మప్ప పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను పకడ్బంధీగా నిర్వహించాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త**

లోకసభ ఎన్నికల నిర్వాహణలో భాగంగ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్భంధీగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం-12ని వినియోగించుకోవాలన్నారు. సిఇఓ కార్యాలయపు వెబ్‌సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన వివరాలను ఎన్ఐసి ద్వారా పొందుపరిచిన పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో సహా తమ వివరాలను పొందు పరిచే బాధ్యత కార్యాలయ అధికారి,నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ధరఖాస్తులు తీసుకుంటామన్నారు.పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విదులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి పోలీస్ సిబ్బందికి సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి ధరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ వేసే విధంగ ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయటానికి వచ్చే ఇతర జిల్లా ,ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయటం జరుగు తుందన్నారు. ఓటర్లను గుర్తించటం వారికి ఫారం 12అందించి జిల్లాలో అత్యధికంగ ఓటింగ్ శాతం పెంచాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారులు

# ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



ఓటు వేసి వస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- షాద్‌నగర్‌లో 100 శాతం పోలింగ్**

**కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసిన ఏసీపీ రంగస్వామి**

**గెలుపుపై ఆశలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు**

**షాద్‌నగర్, మార్చి 28, (ప్రభాతవార్త) :** గత నెల రోజులుగా నువ్వా నేనా అన్న విధంగా కొనసాగిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక గురువారంతో ముగిసింది. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, కడ్తార్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు సంబంధించి ప్రజాప్రతినిధుల ఓట ర్లుకు సహితం షాద్‌నగర్‌లోనే పోలింగ్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి 4 గంట ల వరకు పోలింగ్ సరలిని నిర్వహించారు. మొట్టమొదటగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉదయం 8 గంటలకే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కొత్తూరు, షాద్‌నగర్ మున్సిపాలిటీల కౌన్సిలర్లు,, ఛైర్మన్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజాప్రతినిధులు సహితం విహార యాత్రకు వెళ్లి నేరుగా పోలింగ్ కేంద్రానికే చేరుకోని ఓట్లు వేయడం జరిగిందని పలువురు నాయకులు తెలిపారు. పురుషులు 75 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 94 మంది మహిళలు తమ ఓటును వేశారు. మొత్తంగా 171 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవ డం విశేషం. షాద్‌నగర్ పోలింగ్ కేంద్రంలో 100 శాతం పోలింగ్ జరిగి నట్లు ఎన్నికల అధికారులు మీడియాకు స్పష్టం చేశారు.



భద్రతను పర్యావేక్షిస్తున్న ఏసీపీ రంగస్వామి

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన ఏసీసీ

పోలింగ్‌ను స్థానిక ఆర్డీఓ వెంకటమాధవులు పర్యావేక్షణలో షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి సమాక్షంలో పోలీసులు ఉదయం నుంచి పోలింగ్ బూ త్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. తానే స్వయంగా దగ్గరుం డి ఎన్నికల ప్రక్రియను ఎప్పకటికప్పుడు పర్యావేక్షించారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ఆయన భద్రత చర్యలు చేపట్టారు. సుమారు 200మందికిపై పోలీస్ బలగాలను, సీఆర్పీ బలగాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా షాద్‌నగర్ నియోజ కవర్గంలోని సీఐలు, ఎస్సైలు, ఆయా పోలీస్‌స్టేషనల్ల కానిస్టేబులు తదితరులు నిర్విరామంగా ఎన్నికల విధులు నిర్వహించారు.

### గెలుపుపై ఆశలు...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధానంగా పోటీపడిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం పలువురులు ప్రజాప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ... ఎవరికీ వారు తమ పార్టీ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. తమ తమ అభ్యర్థులు తప్పకుండా విజయకేతనం ఎగరవేయడం ఖాయమని వారు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌కు అభ్యర్ధి లేకనే 420ని నిలబెట్టింది

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

**షాద్‌నగర్, మార్చి 28, (ప్రభాతవార్త) :** బీఆర్ఎస్ పార్టీకి సరియైన అభ్యర్థి లేక మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఒక 420ని నిలబెట్టిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఉప ఎన్నికల్లో భాగంగా ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యే ఓటు వేసిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కేవలం ఒక ఓటు బ్యాంకుగానే భావించి తప్ప వారికి ఎలాంటి స్వేచ్ఛను ఇవ్వలేదని ఆయన ఎద్దేవా చేశారు. తమ పార్టీ ప్రజలు మెచ్చిన పార్టీ అని, ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కల్పించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన తరువాత మొట్టమొదటి ఎన్నిక జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. వ్యాపారవేత్తగా, విద్యావంతుడిగా ప్రజా సేవచేయడానికి జీవన్‌రెడ్డి ముందుకు వచ్చారని, అతనిని గెలిపిస్తే మహబూబ్‌నగర్ సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక విద్యవేత్తను అభ్యర్థిగా నిలబెడితే బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు లేక ఒక 420ని నిలబెట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. ఏవరికి ఓటు వేసే సమాజానికి మంచి జరుగుతుందో ఓటర్లకు తెలుసునని వారు సరియైన నిర్ణయం తీసుకుంటారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, రఘు, ఖదీర్ తదితరులు ఉన్నారు.

## గర్భస్త లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలుకు పకడ్బంధీ ప్రణాళికలు

**డిఎంఅండ్‌హెచ్ఓ, జిల్లా చైర్మన్ రఘునాధస్వామి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. గర్భస్త్ర లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేదమని నిషేధ చట్టం అమలుకు పకడ్భంధీగ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కమిటీ స్పష్టం చేసింది. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా సమావేశం కమిటీ చైర్మన్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి అధ్యక్షతన జరిగింది. దీనిలో జిల్లా స్థాయి సలహా కమిటీ తాజా సంస్థలు, పునరుద్దరణల కోసం ధరఖాస్తులపై చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. గర్భదారణ పూర్వ, గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం 1994అండ్ రూల్ 1996యొక్క నిబంధనలను ఖచ్చితంగ అమలు కోసం కమిటీ సభ్యులు సలహాలు ఇవ్వటం జరిగిందన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.రఘునాధస్వామి మాట్లాడుతూ ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీలో ఇప్పటి వరకు నమోదు కాని సౌకర్యాలలో లింగ నిర్ధారణ నిర్వహించటం లేదా సహాయం చేయటం చట్టరీత్య నేరమని అన్నారు. అబ్బాయి, అమ్మాయి లింగ ఎంపిక నిషేదించబడిందన్నారు. చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తుందన్నారు. చట్టంలో పేర్కొన్న వాటి కోసం కాకుండ ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు డయాగ్నోష్టిక్ టెక్నిక్‌లను అమలు చేయకూడదని హెచ్చరించారు. గర్భదారణ పూర్వ గర్భస్త్ర పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం కింద అల్ట్రాసౌండ్ సోనో గ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల స్థాపన కోం ధరఖాస్తులు చేసుకున్న కొత్త సంస్థల ఆమోదంపై చర్చించటానికి సమావేశమయ్యారు. చట్టం ఖచ్చితంగ అమలు చేయటంపై ప్రణాళికలను రూపొందించారు. దీనిలో ప్రోగ్రామ ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ డి.స్వర్ణలత, అరుంధతి, రాఘవేంద్ర, కుమారకృపా, హైమావతి, ఎంజెలా దేవిస్, పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎఅండ్‌హెచ్ఓ,కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రఘునాధస్వామి,పాల్గొన్న తదితరులు

# మోడీ నాయకత్వంలో దేశం ముందుకు పోతుంది

## ప్రజల ఆశీర్వాదంతో చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరవేస్తాం కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పక్కన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**శంషాబాద్, మార్చి 28 ప్రభాతవార్త** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రజల ఆశీర్వాదంతో నాలుగు లక్షల మెజార్టీతో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం సాధిస్తారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని సమర్థవంతమైన నాయకుడని ప్రపంచదేశాలు పొగుడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలోని నర్కుడ అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గురువారం ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించారు. మల్కారం, కవేలిగూడ రామంజపురం మీదుగా షాబాద్ మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి కాటేపల్లి వెంకరమణారెడ్డి యాత్రలో పాల్గొన్నారు.కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్లీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ప్రత్యామ్నాయంగా బిజెపిని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. దేశ ప్రజల ఆశలను ఆకాంక్షలను నెరవేరుస్తున్న ఘనత ప్రధానమంత్రి మోడీకే దక్కుతుందని పేర్కొన్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల పార్ల మెంట్ నియోజకవర్గంలో 14 రోజులపాటు ప్రజా ఆశీర్వాదయాత్ర కొనసాగు తుం దన్నారు. దేశం మొత్తం నరేంద్రమోడీ గాలి వీస్తుందని ఈ సారి ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు కమలం గుర్తుపై ఓటువేసి బిజెపిని గెలిపించాల ని కోరారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న కేంద్ర నాయ కత్వంతో సత్సంబంధాలు ఉన్నకొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరా రు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మె ల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపా ల్ ప్రేమ్‌రాజ్ యాదవ్ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి నియోజకవర్గ నాయకులు బీమార్జున్‌రెడ్డి మల్లేష్ యాదవ్ మల్లారెడ్డి వై శ్రీధర్ బుక్కా ప్రవీణ్ కుమార్ చిటికెల వెంకటయ్య దేవేందర్ శ్రీధర్‌రెడ్డి కొమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి బూర్కుంట గోపాల్ ఏనుగు వేణురెడ్డి సునిగాంటి సిద్దులు మునగాల రాజిరెడ్డి కనకమామిడి కిట్టు బూర్కుంట సంజీవ గుర్రంపల్లి లక్ష్మయ్య మెండే కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### హామీఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన కేంద్రప్రభుత్వాన్ని మరోక్కసారి ఆశీర్వదించాలి

**ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి**

**పూడూరు, మార్చి 28, ప్రభాతవార్త :** హామీఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన కేంద్రప్రభుత్వాన్ని మరోక్కసారి ఆశీర్వదించాలని భారతీయ జనతాపార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్,కడ్మూరు,పెద్దఉమ్మెంతాల్,మేడిపల్లి కలాన్,తదితర గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ప్రసంగించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయని, ప్రస్తుతం ప్రజలు బిజెపివైపు చూస్తున్నారన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేస్తుందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. గతంలో తాను ఎంపిగా కొనసాగి ప్రతిపల్లె అభివృద్ధికి కృషిచేశానని వివరించారు. తనను చేవెళ్ల ఎంపిగా బారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ అద్యక్షుడు మధవరెడ్డి,చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మండల పార్టీ అద్యక్షుడు రాఘవేందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, సెంట్రల్ ఫిలీం సెన్సార్‌బోర్డు సభ్యులు మల్లేశంపటేల్,జిల్లా పార్టీ నాయకులు, సధానందరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రవీందర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు వెంకటయ్య, శ్రీనివా స్‌చారి, నాయకులు శ్రీనివాస్,శ్రీకాంత్ ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బుద్ధిచెప్పాలి

**ఈటెల రాజేందర్**



కంటోన్మెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: వచ్చే లోక్ సభ, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన కంటోన్మెంట్ బిజెపి బూత్ సాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. వ్యక్తిగత విబేధాలు, గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి బిజెపి అభ్యర్థుల విజయానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్సీ, రాంచందర్ రావ్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు శ్యాంసుందర్ గౌడ్, పరశరామ్, పిట్ల నాగేశ్, బానుక మల్లికార్జున్, టోపీ శంకర్, విజయానంద్, సతీష్ కుమార్, ధనుంజయ చారి, మాచెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణం వల్ల పర్యావరణానికి మేలు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 28, ప్రభాతవార్త: ఎస్‌టిపి ప్లాంట్ వల్ల నియోజకవర్గంలోని ప్రజలకు మేలు జరుగుతుందని మురుగునీరు శుద్ధి చేసి మంచినీరు వదిలే విధంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్ రెయిన్ బో విస్తా వద్ద నిర్మిస్తున్న ఎస్‌టిపి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అలాగే ఏమైనా స్థలం విషయంలో కానీ ఇతర ఇబ్బందులు ఉన్నా కూడా తన దృష్టికి తీసుకురావాలని, దీనికి సంబంధించి మాట్లాడి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్**



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు

చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాత వార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు 'లభర్తి సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం గాంధీ నగర్ డివిజన్‌లోని బాపూనగర్ లో కల్లెపల్లి బ్రదర్స్ పక్కవీధిలో 'లభర్తి సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సంధ్భంగా ఫసల్ బీమా యోజన కింద లబ్దిదారులకు అండగా కేంద్రం నిలిచిందన్నారు. కేంద్రం ద్వారా లబ్ధిపొందుతున్న వారికి ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమలవుతున్న వీధి వ్యాపారులకు రునాలు, కిసాన్ సమ్మాన్ నిధి, హౌజింగ్ స్కీం, రూరల్ స్కిల్ ట్రైనింగ్ పొందిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో ఓటుబ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు దామోదర్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, కల్యాణ్, సాయిక్రాంతి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు అన్నివర్గాలు ముందుకురావాలి

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ఛైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి**




శాంతి కోసం నీరు గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రాజేందర్‌రెడ్డి

నాంపల్లి, మార్చి 28 ప్రభాత వార్త : ఈ వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్యను నివారించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో అగ్రభాగంలో ప్రతీఒక్కరూ నీటిని అత్యంత పొదుపుగా వాడాలని, ఇందుకు అన్నివర్గాలు ముందుకురావాలని తెలంగాణ రాష్ట్ర గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ఛైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి సూచించారు. ప్రతీ ప్రాంగణంలో ఇంకుడు గుంతలను ఏర్పాటుచేసి వర్షపునీటిని ఒడిసిపట్టుకొని నిల్వ ఉంచడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఓ ఉద్యమంలా చేపడుతున్నామన్నారు. మనిషితోపాటు అన్ని జీవులకు నీరు చాలా అవసరమని, నీరులేనిదే మనుగడ అసాధ్యమని, నీటి ప్రాధాన్యత, భూగర్భ జలాల పరిరక్షణ సామాజిక బాధ్యతగా అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు నాంపల్లిలోని కార్యాలయంలో ప్రపంచ నీటి వారోత్సవాలను పురస్కరించుకొని శాంతి కోసం నీరు గోడపత్రికను రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల నీటి ఎద్దడి సమస్య ప్రారంభమైందని, దాహార్తితో ప్రజలు ఇబ్బందులు, ఈ సమస్య తీవ్రతను అందరూ సామాజిక స్పృహతో కదలాలని కోరారు. భూగర్భ జలాల మట్టాలు పెంచేదిశలో నీరు ఆవిరి కాకుండా కాపాడేందుకు వివిధరకాల మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టాన్, గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిగలకు టికెట్లు కెటాయించాలి

**ఇటుక శ్రీ కిషన్, గోపీ మాదిగలు**



విలేకర్ల సమావేశంలో కంటోన్మెంట్ మాదిగల బలం సంఘం ప్రతినిధులు

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మాదిగలకు టికెట్లు కెటాయించాలని, లేనిపక్షంలో ఆయా పార్టీలకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని కంటోన్మెంట్ నియోజకవర్గ మాదిగల బలం సంఘం నేతలు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, ఇటుక గోపీ మాదిగలు హెచ్చరించారు. గురువారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో మాదిగల జనాభా 80 శాతం ఉన్నప్పటికి మాలలే ప్రయోజనం పొందుతున్నారన్నారు. అదే విధంగా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన ప్రధాన పార్టీలు మాదిగలకు టికెట్లు కెటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు అజిత్ కళ్యాణ్, రొట్టెల సునీల్, మంద మధుకర్ మాదిగ, బ్యాగర్ నర్సింహ్మా, వివేక్ పాల్గొన్నారు.

## సిసిఎంబితో ఫ్రాన్స్ కంపెనీ పాస్చర్స్ ఒప్పందం

తార్నాక, మార్చి 28 ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బయాలజీతో ఫ్రాన్స్‌కు చెందిన మెడికల్ రీసెర్చ్ సంస్థ పాస్చర్స్ ఒప్పందం కుదుర్చుకుంది. వైద్య, ఆరోగ్య రంగంలో పరిశోధనల్లో సిసిఎంబి సాయం అందించనుంది. గురువారం సిసిఎం డైరెక్టర్ వినయ్ నందికూరితో ఫ్రాన్స్ ఎంబసీ దౌత్యవేత్త థిరీ మాథౌ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు పాస్చర్స్ ఒప్పందంపై ఇరువురి మధ్య చర్చలు జరిగినట్లుగా తెలిపారు. కాగా ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వైద్య, ఆరోగ్య రంగంలో జరిగే పరిశోధనల్లో కీలక పాత్రను పోషిస్తుందన్నారు.

## 50 కిలోల గంజాయి స్వాధీనం

కంటోన్మెంట్,మార్చి 28 ప్రభాతవార్త: ఓ లాడ్జీలో 50 కిలోల గంజాయిని భద్రపర్చి గుట్టు చప్పుడు కాకుండా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సంఘటన గోపాలపురం పోలీస్‌ల పరిధిలో జరిగింది. పోలీస్‌లు,ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివిరాల ప్రకారం సికింద్రాబాద్ బస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఓయో గోఖుల్ లాడ్జీలో ఇద్దరు వ్యక్తులు గంజాయితో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ.వేణుగోపాల్ తన సిబ్బందితో గోఖుల్ లాడ్జీని బుధవారం అర్ధరాత్రి తనిఖీ చేయగా గంజాయితో ఉన్న ఇద్దరు వ్యక్తులు కలిసి ఎస్‌ఐ వేణుగోపాల్‌ను తోసేసి పారిపోయారు. ఆ గదిలో దొరికిన 50 కిలో గంజాయిని పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. లాడ్జీని అద్దెకు తీసుకున్న నేరస్థుల అధారాలు లేకుండా లాడ్జీని అద్దెకు ఎందుకు ఇచ్చావని పోలీసులు లాడ్జీ నిర్వాహకున్ని విచారిసు_న్నారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ వేణుగోపాల్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థుల ప్రకటన



ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులను ప్రకటించిన జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త

గోషామహల్,మార్చి 28ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మే మాసంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బరిలో ఉండే ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థులను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త ప్రకటించారు. గురువారం గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ముగ్గురితో ప్రజా ఏక్తా అభ్యర్థుల జాబితాను వెల్లడించారు.చెవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్ధిగా ఎస్.రాజుగౌడ్,ఉత్తర్‌ప్రదేశ్‌లోని అక్బర్‌పూర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్ధిగా అంజుకు మార్‌తివారి,ఒరిస్సాలోని భువనేశ్వర్‌పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్ధిగా సరోజ్‌కౌర్‌లను ప్రకటించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి కాకుండా భారతదే శంలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజా ఏక్తాపార్టీ బరిలో ఉంటామని వెల్లడించారు. ఈసమావేశంలో ప్రజాఏక్తాపార్టీ నాయకులు దూత్‌పాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హన్మంత్‌రెడ్డిని కలిసిన మాజీ కార్పోరేటర్



హన్మంత్‌రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న వెంకటేశ్వరరావు

నిజాంపేట్, మార్చి 28, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో జాయిన అయినందున గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎంపీ ఎన్నికల్లో మల్కాజగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు సాగర్‌రావు, రంగారావు, గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చిక్కడపల్లి శ్రీవారి ఆలయం హుండి ఆదాయం రూ.21లక్షల67వేల751

చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త: చిక్క డపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి హుండి లెక్కింపు బుధవారం జరిగింది. నెల రోజులకుగాను ఆలయానికి రూ.రూ.21లక్షల 67వేల 751 ఆదాయం లభించింది. ఆలయం వ్యవస్థాయ వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాం జనేయులు, ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణ లో ఈ కార్యక్రమం జరిగింది. దేవాలయం అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయం నిర్వాహకులు కోరారు.

## నేత్రపర్వంగా శతకలశాభిషేక మహోత్సవం



చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లోని పవిత్రమైన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో గురువారం సాయంత్రం శతకలశాభిషేక మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీనాథ్ శర్మ, బుచ్చ మాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో సంకటచతుర్థి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరవడంతో ఆలయం కిటకిటలా డింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

## సామవేదం షణ్ముఖశర్మచే 'లోక కల్యాణ నాదం-వేదం' ప్రవచన కార్యక్రమం

చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త: అభినందన, శంకర మఠం సంయుక్త ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మచే 'లోకకల్యాణ నాదం-వేదం' ప్రవచన కార్యక్రమం ఏప్రిల్ 7న నిర్వహించబోతున్నట్లు శంకరమఠం బ్రాంచ్ హెడ్, కె.కృష్ణారావు, అభినందన సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ ఇ.భవానీ వివరించారు. నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో ఆ రోజు సాయంత్రం జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా 'శ్రీ క్రోధీ' నామసంవత్సరం ఉగాదికి ఆహ్వానాన్ని పలుకుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# మేము ఎక్కడా ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదు

**తప్పడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం కేసులు వేస్తాం**



కిస్మత్‌పూర్‌లోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న పట్టాదారులు

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : మా పట్టా భూమిలో మేము ఇళ్లు నిర్మించుకుంటే, ప్రభుత్వ భూమి కబ్జా చేశారని కొంత మంది కార్పోరేటర్లు, రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం దారుణమని పట్టాదారు జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. సర్వే నెంబర్ 180లో మా భూమి ఉందని, మా భూమిలోనే మేము ఇళ్లు, రోడ్లు నిర్మించుకుంటుంటే మీకెందుకు కుళ్లు అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని, అభివృద్ధి పనులపై పోరాడాలని, ఇలా పరువుగా బతుకుతున్న మాపై తప్పుడు ఆరోపణలు చేయడం ఏమిటన్నారు. మాపై ఎవరెవరు తప్పుడు ఆరోపణలు చేశారో? వారందరిపై పరువునష్టం కేసు వేస్తామని, కోర్టుకు ఈడుస్తామని స్పష్టం చేశారు. సర్వే నెంబర్ 181.లో ప్రభుత్వ భూమి ఉందని, దానికి మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. సర్వేయర్ కార్పోరేషన్ అధికారులకు ఇచ్చిన రిపోర్టు మాకూ ఇవ్వాలని, మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆ సర్వేయర్ ఎలా భూమి సర్వే చేస్తారని ప్రశ్నించారు. మేము కూడా మళ్లీ సర్వే చేయిస్తామని, మా భూమి హద్దుల వరకు రాళ్లు పాతుకుంటామని జగదీశ్వర్‌గౌడ్ స్పష్టం చేశారు. మాకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకోబోమని, ఎంత వరకైనా తెగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సురేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, సంపత్ ముదిరాజ్, సీతారామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కమిషనర్ వివరణ :** ప్రభుత్వ భూమి కబ్జా విషయంపై బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్రను వివరణ అడుగగా గండిపేట మండల రెవెన్యూ అధికారులు ఇచ్చిన స్థలంలోనే కార్పోరేషన్ భవనం నిర్మించాము. ఇప్పుడు ఆ స్థలం వివాదాస్పదంగా మారిందని, మాకు కేటాయించిన స్థలంకు హద్దులు చూపించి ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరామని, వారిచ్చే రిపోర్టు ఆధారంగా పొజిషన్ తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరు ఏ రకమైన ఆరోపణలు చేసినా, చట్టంకు లోబడే మేము నడుచుకుంటామని కమీషనర్ తెలిపారు.

## న్యాయ విద్యలో అధ్యయనాలు చేయడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

**ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సిఎస్.రాజవోలు వెంకటమరణ**



కార్యక్రమంలో పాల్గొన్న ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సిఎస్.రాజవోలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి, బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్ వెంకటస్వామి

చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త: న్యాయ విద్యలో అధ్యయనాలు చేయడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుందని ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సిఎస్.రాజవోలు వెంకటమరణ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి, బెల్లంపల్లి ఎమ్మెల్యే జి.వినోద్ వెంకటస్వామి అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళశాల, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో 'కెరీర్ అవేర్‌నెస్' కార్యక్రమం జరిగింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల డాక్టర్ సృజన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినోద్‌వెంకటస్వామి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందించారు. న్యాయ విద్యార్థులు అధ్యయనం ద్వారా కంపెనీ సెక్రటరీ కోర్సును అభ్యసించే అంశాన్ని గుర్తించి ఆ లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. కంపెనీ సెక్రటరీషిప్‌లో ప్రొఫెషనల్ సర్టిఫికేషన్‌తో న్యాయవిద్యను కలపడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని, వీటిని న్యాయ విద్యార్థులు సింహావలోకనం చేసుకోవాలన్నారు. విశిష్ట అతిథులుగా న్యూఢిల్లీ ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సిఎస్.రాజవోలు వెంకటమరణ, ముఖ్యవక్తగా ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సిఎస్.లక్ష్మినారాయణగుప్త తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరు నచ్చడం వల్లనే పలువురు పార్టీలో చేరికలు : బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 28, ప్రభాతవార్త: ప్రభుత్వ పనితీరు నచ్చడం వల్లనే కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ నుంచి బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షఫీద్దీన్ ఆధ్వర్యంలో హైదర్‌అలీ, ఎండి ఇలియాజ్, సయ్యద్ సలావుద్దీన్, ఎండి ఖలీం, మూసాపేట డివిజన్‌లో తూము శ్రీహరి పటేల్ ఆధ్వర్యంలో కొండల్‌రావు, లక్ష్మీపతి, చిన్నారావు, పంచముఖ్ విజయ్, కె.సతీష్, రోహిత్, సాయి, శంకర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయ, శారద, వారి అనుచరులు 20మంది మహిళలు భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ పార్టీ విజయం కోసం సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, నాగిరెడ్డి, శేరి సతీష్‌రెడ్డి, నయీమ్, వారల స్వామి, కుమార స్వామి, ఎం.రాము, నాగమణి, జ్యోతి, మారుతి పాల్గొన్నారు.

**మనవరాలిని చూసేందుకు వచ్చి..**

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: మనవరాలిని చూసేందుకు నగరానికి వచ్చిన తాతయ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మహబూబ్‌బాద్ జిల్లా కేసముద్రం మండలం ధనసరి గ్రామానికి చెందిన బండారపు సారయ్య (61) రైతు. వ్యయసాయం చేసుకొని జీవిస్తున్నాడు. అతడి కుమారుడు బండారపు సౌంధిత్ కుషాయిగూడలోని వాసవిశివా నగర్‌లో ఉంటున్నాడు. నగరంలో సేల్స్ ఎగ్జిక్యూటీవ్ గా పనిచేస్తున్న అతడికి ఏడాదిన్నర కుమార్తె ఉంది. మనవరాలిని చూసేందుకు సారయ్య భార్య సుజాతతో కలిసి అయిదు రోజుల క్రితం నగరానికి వచ్చాడు. కొడుకు ఇంట్లో ఉంటున్న అతడు గురువారం తెల్లవారు జాము అయిదు గంటల ప్రాంతంలో మార్నింగ్ వాకింగ్ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చాడు. నాగార్జునగర్ కాలనీ నుంచి డీమార్ట్ వైపు నడుచుకుంటూ వెళ్తున్న అతడిని వెనుక నుంచి వేగంగా వచ్చిన జిహెచ్‌ఎంసికి చెందిన ఆటో ఢీ కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొడుకు సౌంధిత్ ఫిర్యాదుతో పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



మృతి చెందిన లింగం

## హెయిర్ కటింగ్ సెలూన్‌లో పని చేస్తున్న వ్యక్తి మృతి

సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త: హెయిర్ కటింగ్ సెలూన్‌లో పని చేస్తున్న ఓ వ్యక్తి షాపులో నిద్రపోతూ మృతి చెందాడు. ఈ సంఘటన నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. అల్మాస్‌గూడ అర్క స్కూల్ రోడ్డులో నున్న బాలు హెయిర్ కటింగ్ సెలూన్‌లో పని చేస్తున్న లింగం (50) అనే వ్యక్తి తెల్లవారు జామును షాపును తెరిచి కొద్ది సేపు నిద్రపోయాడు. ఉదయం వచ్చిన ఓ కస్టమర్ పలకరించినా స్పందన లేకపోవడంతో గమనించిన వారు అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి శవాన్ని తరలించి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు సాయిబాబా ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని,ప్రజలు ఎల్లప్పుడు భాగుండాలని కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నేత ఎన్.గణేష్ తెలిపారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

### ఖాసిం అలీకి డాక్టరేట్

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: గణితంలో న్యూమరికల్ ఆఫ్ హ్యూబ్రిడ్ నానో ఫ్లూయిడ్ ఇన్ కౌట్ ఫ్లో అనే అశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి జవహార్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (హైదరాబాద్) డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ మేరకు గురువారం నవాబ్‌షా ఆలమ్ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ అబ్దుల్ సత్తార్, వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ మహ్మద్‌లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



ఫిలింనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి అనసూయ

## 1997 పివోటి చట్టాన్ని రద్దు చేసి అసైన్డ్ భూములపై సంపూర్ణ హక్కులను కల్పించాలి



మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అసైన్డ్ భూముల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ళ శివయ్య

యూసుఫ్‌గూడ, మార్చి 28, ప్రభాతవార్త : 1997 పివోటి చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అసైన్డ్ భూములు కలిగి ఉన్న వారికి ఆ అసైన్డ్ భూములపై సంపూర్ణ హక్కులను కల్పించాలని కోరుతూ అసైన్డ్‌భూముల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ళ శివయ్య ఆధ్వర్యంలో మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి వినతీ పత్రం సమర్పించారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 24లక్షల ఎకరాల అసైన్డ్ భూములను 16లక్షల కుటుంబాలకు అసైన్డ్ చేయడం జరిగిందని దాదాపు 40నుండి 50సంవత్సరాలు గడిచిన కూడా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు దాదాపు అన్నికులాలకు ఇచ్చినటువంటి భూములకు సంపూర్ణ హక్కులు ఇంతవరకు కల్పించలేదని అన్నారు. ఇతర రాష్ట్రాల అసైన్డ్ భూములకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి హక్కును కల్పించడం జరిగిందని మొన్నటికి మొన్న మన పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేష్‌లో 27లక్షల ఎకరాల అసైన్డ్ భూములను 16 లక్షల కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తూ అక్కడి ప్రభుత్వం చట్టం చేయడం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్నటువంటి అసైన్డ్ భూములకు పూర్తి హక్కును కల్పించాలని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర మంత్రులైన పొంగిలేటి శ్రీనువాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతీపత్రాలు అందించామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ళ శివయ్య, తెలంగాణ రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు గంట మల్లేష్, తెలంగాణ లోక జనశక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి రాములు, వికాససమితి రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు, ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న డోకూరి ప్రభాకర్‌రెడ్డి

## పేదింట పెళ్లికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం పెద్దూరు తండా గ్రామానికి చెందిన మెగావత్ బద్య పేదింటి కూతురి వివాహానికి గురువారం తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి పెళ్లి కానుకగా 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దూర్ తండా గ్రామ పెద్దలు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యుడు ఎం. శ్రీను ఉపసర్పంచ్ నరేస్ రవీందర్, పరీందర్ చందర్ చందు భాష బాలు హీరాలాల్ సురేం దర్ పులియా కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపడకల్లో ఘనంగా వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

### టీఎస్పీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి దంపతులు హాజరు



వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు

**తలకొండపల్లి , మార్చి 28 ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల గ్రామంలో గురువారం నిర్వహించిన వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని దేవాలయం సమీపంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి మాజీ డిజిపి టీఎస్పీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో అంగరంగవైభవంగా దేవాలయం చిత్రీకరిచి పెద్దఎత్తున కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహేందర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ మంచి చేకూరాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ శ్రీశైలం శ్రీనివాసులు తిరుపతయ్యతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## మన్నే జీవన్‌రెడ్డికి ఓటువేశాం



ఓటువేసినట్లు చూపిస్తున్న తలకొండపల్లి వాసులు

**తలకొండపల్లి , మార్చి 28 ప్రభాతవార్త** మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మన్నే జీవన్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన తలకొండపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మ్యకా శ్రీనివాస్‌రెడ్డి ఎంపిటిసిలు సునీత సుదర్శన్‌రెడ్డి అంబాజీ జోగు రమేష్ బిసుధాకర్‌రెడ్డి తెలిపారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం

### బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

**షాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** ప్రజాసేవకే నా జీవితం అంకితమని, మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రజల ఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం మండలంలో మద్దూర్, హైతాబాద్, చందన్‌వెళ్లి, రుద్రారం, నాగర్‌గూడ, తాళ్లపల్లి, తిమ్మారెడ్డిగూడ, వెంకమ్మగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్ వరకు యాత్ర సాగింది. పల్లెపల్లేలో అందరిని పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....చేవెళ్ల గడ్డ మీద బీజేపీ జెండా ఎగరేద్దామని తెలిపారు.

నాకు ప్రధానమంత్రి ఆదర్శమని, ఆయన జీవన విధానాన్ని కొనియాడారు. ఉచిత బియ్యం, రైతులకు మద్దతు ధర, సబ్సిడీపై యూరియా రైతులకు అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌వైపు చూస్తుందన్నారు. దేశాభివృద్ధి ఒక మోదీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్, ప్రతా ప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేందర్, స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము, పార్టీ మండల అధ్యక్షులు కిరణ్, ఓబీసీ మోర్చా కార్యదర్శి మాణెయ్య, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సనీత మహేందర్‌రెడ్డిని కలిసిన సంఘం నేతలు

## కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రజక సంఘాల జేఏసి మద్దతు

### తెలంగాణ రజక సంఘాల జేఏసి చైర్మన్ అంజనేయులు

**మేడ్చల్, మార్చి 28, ప్రభాతవార్త ః** పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని రజకులు కాంగ్రెస్ పార్టీకి పని చేయుటకు మద్దతు ప్రకటిస్తున్నామని తెలంగాణ రజక సంఘాల జేఏసి చైర్మన్ పంజగారి అంజనే యులు తెలిపారు. రజక సంఘాల జేఏసి నాయకులు గురువారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేదర్‌రెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రజకులు కాంగ్రెస్‌కు మద్దతుగా పనిచే యుటకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రజక సంఘాల జేఏసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జ్‌లను నియమించి పార్టీ ప్రచారం నిర్వహి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రవితేజ, నాయకులు రవి, పోచయ్య, నరహరి, శేఖర్, కృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న జడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు



ఓటుహక్కును వినియోగించుకున్న జడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు

**కడ్తాల్, మార్చి 28 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్,ఎంపిటిసిలు బొప్పిడి గోపాల్, లచ్చిరామ్‌నాయక్, బండి మంజుల చంద్రమౌళి, ప్రియారమేష్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న మాడ్గుల మండల వాసులు



ఓటుహక్కును వినియోగించుకున్న జడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు

**మాడ్గుల, మార్చి 28 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బూతులో మాడ్గుల మండలం జెడ్పిటిసి గౌరవరం పద్మారెడ్డి, కొలకులపల్లి ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు భట్టు కిషన్ రెడ్డి ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్ కృష్ణమ్మ నారమ్మ భారతి గోపి నాయక్ బిఆర్ఎస్ ఎంపిటిసిలు జైపాల్ రెడ్డి వైస్ ఎంపిపి శంకర్‌నాయక్ వెంకటయ్య తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు.

## రోబోటిక్స్‌లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు



సెమినార్‌లో పాల్గొన్న ఓయూ ప్రొఫెసర్ శివరామకృష్ణ తదితరులు

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం 'రోల్ ఆఫ్ ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇన్ రోబోటిక్స్'పై సెమినార్ నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లబ్, ఐఈఈఈ ఆర్ఏఎస్, ఎన్‌టి కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉస్మానియ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎల్.శివరామకృష్ణ విచ్చేసి 'రోబోటిక్స్ రంగంలో ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ విశిష్టతను తెలియజేశారు. రోబోటిక్స్‌లో మెకానికల్ విద్యార్థులకు ఉపాధి అవకావాలపై ఆయన వివరించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రొఫెసర్ శివరామకృష్ణను మెకానికల్ విభాగాధిపతి శ్రీనివాసచలపతి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ ఎస్.జష్‌కుమార్, టి.ఎన్.రవికాంత్, ఎ.ఎం.తనుజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూకు అటోమేషన్ సొసైటీ స్టార్టప్ గ్రాంట్



**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంకు 500 డాలర్ల ఐఈఈఈ రోబోటిక్స్ అటోమేషన్ సొసైటీ స్టార్టప్ గ్రాంట్ మంజూరు చేశారు. ఏయూ మెకానికల్ విభాగం ఐఈఈఈ రోబోటిక్స్, అటోమేషన్, నానోటెక్నాలజీ కౌన్సిల్ 500 డాలర్ల ఐఈఈఈ రోబోటిక్స్ ఆటోమేషన్ సొసైటీ స్టార్టప్ గ్రాంట్‌ను అందుకుంది. ఐఈఈఈ రోబోటిక్స్ ఆటోమేషన్, నానోటెక్నాలజీ కౌన్సిల్ స్టూడెంట్స్ చైర్-స్వాతి, వైఎస్ చైర్-చరణ్, సెక్రటరీ-ప్రజ్వల్, ట్రెజరర్-భవాని, వెబ్‌మాస్టర్-సుస్మిత, ఫ్యాకల్టీ అడ్వైజర్ డాక్టర్ సిద్దాని జష్‌కుమార్‌లను ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.శ్రీనివాసచలపతి, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డాక్టర్ ఎం.సంతోష్ అభినందించారు.

## బిజెపిలో చేరిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**మేడ్చల్, మార్చి 28, ప్రభాతవార్త ః** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ఇతర పార్టీల నాయకులు బిజెపిలో చేరి ప్రధానమంత్రి నరేంద్ర మోదికి మద్దతుగా నిలువడం అభినందనీయమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజెందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, సాకరబోయిన రజిత వెంకటేష్‌తో పాటు సుమారు వంద మంది నాయకులు ఈటల సమక్ష్యంలో గురువారం బిజెపిలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదికి లభిస్తున్న మద్దతుతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో 400 ఎంపీ సీట్లు గెలువడం ఖాయమని అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో స్వచ్ఛందంగా ఇతర పార్టీల నాయకులు ముఖ్యంగా బిఆర్ఎస్ నుంచి వీడి బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ ఎన్నికల్లో బిజెపిదే గెలుపును ఆపలేరన్నారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు అత్యధిక మెజార్టీతో తనను గెలిపించా లని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, పార్టీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, జిల్లా కిసాన్ మోర్చ



బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లకు పార్టీ కండువా కప్పుతున్న ఈటల రాజేందర్

ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, నాయకులు నందారెడ్డి, నర్సింహారెడ్డితో పాటుపార్టీలో చేరిన నాయకులు నాగరాజు, సురేష్, అంజనేయులు, మల్లేష్, మహేష్, యాదగిరి, రమేష్, బాలకృష్ణ, సంతోష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి

## ప్రతిఒక్కరు సహకరిస్తేనే సంఘ అభివృద్ధి సాధ్యం

### తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి ః ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్

**పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు సహకరిస్తేనే సంఘం అభివృద్ధి సాధ్యమని పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతుసేవా సహకార సంఘం ఆవరణలో ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంఘంలో ఉన్న రైతులకు కొత్తగా ఎల్‌టి రుణాలు ఇవ్వడానికిసిద్దంగా ఉన్నామని అన్నారు. సంఘంలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని అన్నారు. రుణమాఫీ పొందిన రైతులకుచెక్కులను పంపిణీ చేసామని గుర్తుచేశారు. వచ్చె ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సకాలంలో యూరియ, డిఏపి తదితరఎరువులను అందుబాటులో ఉండే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మురళిగౌడ్, సొసైటి డైరెక్టర్లు గోపాల్, పద్మమ్మ,సుగుణమ్మ, వెంకటప్ప, గేమ్యా, సిబ్బంది ఫయాజ్, పెంటప్ప, ప్రవీన్,మానెప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంజన్‌రెడ్డి



నూతనంగా ఎన్నికైన ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అంజన్ రెడ్డి, తదితరులు

**ఇబ్రహీంపట్నం, మార్చి 28, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది ఎన్.అంజన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికలను గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలోని భవనంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ఏ.రమేష్, జనరల్ సెక్రటరీగా జెపి.మహేందర్, జాయింట్ సెక్రెటరిగా దనంజయ, కల్చరల్ కార్యర్శి పి.గణేష్, లైబ్రరియన్ వై.బాస్కర్, ట్రెజరర్ ఎం.జగన్, కార్యనిర్వాహక సభ్యులు జె.జగన్, బి. జంగయ్యలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఎం.అంజన్ రెడ్డి మాట్లాడుతూ..బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన న్యాయవాదులందరికి కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసో యేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో పాటువడుతానని పేర్కొన్నారు. అదేవిదంగా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## తాండూర్‌లో న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం



ఫొటోరైటప్: నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

**తాండూరు, మార్చి 28, ప్రభాతవార్త :** తాండూరు న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా అగ్గనూర్ పినమోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పంజుగుల గుండప్ప, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సహ కార్యదర్శిగా మహమ్మద్ ఫరీద్, కోశాధికారిగా బి.రవికుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎద్రామి విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా కావడానికి సహకరించిన సీనియర్ న్యాయవాదులకు, జూనియర్ న్యాయవాదులకు నూతన అధ్యక్షులు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా మహిళా న్యాయవాదుల ప్రతినిధిగా సోఫియా బేగంను, లైబ్రేరియన్‌గా న్యాయవాది కమలాకర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌లుగా అబ్దుల్ కలాం, ఆంజనేయులు, రామ్మోహన్‌రావు, జిలానిలను నియమించినట్లు తెలిపారు.

## చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**చేవెళ్ల, మార్చి 28 ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిఫ్ కోర్ట్ ఆవరణలో గురువారం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జి.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.గౌతమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరిగా ఎండి.తాజుద్దీన్, ట్రెజరర్‌గా ఇ.జనార్ధన్, స్పోర్స్ అండ్ సాంస్కృతిక కార్యదర్శిగా ఎండి.మక్తార్, లైబ్రేరియన్‌గా ఎం.గోపాల్, లేడి రిప్రెంటీవ్‌గా రోజారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్, యాదగిరి, రవీందర్, శివరాజ్‌గౌడ్, ఈశ్వర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ..న్యాయవాదుల సమస్యల సాధనకు కృషిచేస్తానన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



పుస్తెమెట్టెలను అందజేస్తున్న అంచెరాములుముదిరాజ్, తదితరులు.

## పేదింటి పెళ్లికి పుస్తెమెట్టెలు అందజేత

**షాద్‌నగర్, మార్చి 28, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండలం రావిర్యాల గ్రామానికి చెందిన మైసగల రాములు ఇంట్లో పెళ్లికి షాద్‌నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంచె రాములు ముదిరాజ్ గురువారం పుస్తెమెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదింటి పెళ్లికి పుస్తెమెట్టెలు అందజేసి వారి పెళ్లికి తన వంతు సహయ సహకారాలు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేత



15వేల ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కేశంపేట, మార్చి 28, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే కేశంపేట మండలపరిధిలోని తులవానిగడ్డ గ్రామానికి చెందిన బేరి సుగుణమ్మ సుక్కయ్య దంపతుల కూమార్తె శృతి వివాహం జరిపించేందుకు పెద్దలు నిశ్చయించారు. యువతి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు తలకొండపల్లి జడ్పీటీసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన జెడ్పీటీసీ తన చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణ సాయంగా రూ.15వేలను అందజేశారు. అధైర్య పడవద్దని యువతి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ అన్న మిత్ర బృందం సభ్యులు తిరుపతి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలి



కీసర వెంకటసాయి థియేటర్‌లో రజాకార్ సినిమాను చూడడానికి వచ్చిన శ్రీ రమానంద ప్రభూజీ

**కీసర, మార్చి28, ప్రభాతవార్తః** రజాకార్ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని సాయిధామం సేవాశ్రమం శ్రీ సాయి దత్త పీఠాధిపతులు శ్రీ స్వామి శ్రీ రమానంద ప్రభుజీ సూచించారు. కీసరలోని వెంకట సాయి థియేటర్‌లో సాయంత్రం 6 గంటల షోకు సంబందించి గత మూడు రోజులుగా బిజేపి నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో కీసర ప్రజలకు ఉచితంగా టిక్కెట్లును పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రజలకు మన అన్నా, చెల్లెలు, అమ్మలు, అక్కలు, అత్తలు, మామలు, పెద నాన్నలు, చిన్నాన్నలు, ముక్కు పచ్చలారని పసికందులు ఏ విదంగా బలైపోయారో, ఏ విదంగా అవమానాలు పడ్డారో, ప్రాణత్యాగాలు చేశారో ఆ అకృత్యాలను అవాస్తవాలను రజాకార్ సినిమా ద్వారా చూపిస్తున్న సందర్భంగా దానియొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కుటుంబానికి అండగా ఉంటా

**కీసర, మార్చి28, ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపల్ 12 వార్డు కౌన్సిలర్ పడాల అనురాధ యాదగిరిగౌడ్ కుటుంబానికి అండగా ఉంటా నని మల్కాజిగిరి పార్లమెంట్ బిజేపి అభ్యర్ధి ఈటల రాజేందర్ అన్నారు. బుదవారం సాయంత్రం కౌన్సిలర్ అనురాధ అత్తమ్మ పరమపదించారు. విషయం తెలుసుకున్న ఈటల రాజేందర్ గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ పడాల అనురాధ యాదగిరిగౌడ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఈటల రాజేందర్

## పట్టాలు ఇచ్చిన ఎస్సీకులాల వారికి న్యాయం చేయాలని తహశీల్దార్‌కు వినతి

**నర్సాపూర్, మార్చి 28, ప్రభాతవార్త:**

ఎస్సీకులాల వారికి పట్టాలు ఇచ్చినందున వారికి అట్టి భూములు ఇవ్వడం లేదని వారికి న్యాయం చేయాలని ఎస్సీఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ పరిరక్షణ కమిటీ మెదక్ జిల్లా అధ్యక్షులు భైల్‌పాటి గణేశ్ నర్సాపూర్ మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ గవర్నర్ రెవెన్యుకు సంబందించిన కాగజ్‌మద్దూర్, రేండ్ల గూడెం,కొడిప్యాక గ్రామాల్లోని సర్వే నెంబర్ 60 నుండి 89 వరకు గల నెంబర్‌లోని విస్తీర్ణం 35 నుండి 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎస్సీకులాలకు వారికి పంపిణీ చేసి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. కాగా ఇందులో డైమండ్ హ్యాచరీ యజమాని ఇక్కడ హ్యాచీరి పెడతామని ఇందులోభూముల పట్టాలు పొందిన ఎస్సీకులాల వారికి ఉద్యో గంలో తీసుకుంటామని హామీ ఆచ్చీరిన తెలిపారు. అయితే ఇట్టి భూముల్లో డైమండ్ హ్యాచరీ నిర్మాణం కోసం భూములు ఇచ్చామని తెలిపారు. కాగా డైమండ్ హ్యాచరీ పూర్తియిన తదుపరి భూములు ఇచ్చిన ఎస్సీకులాల వారికి ఒక్కరికి కూడ ఉద్యోగం ఇవ్వలేదని ఆరోపించారు. ఈమేరకు అట్టి భూములను సర్వే చేయించి భూములను కబ్జా చేసిన డైమండ్ హ్యాచరీ పై తగు చర్యలు తీసుకొని ఎస్సీకులాల వారికి న్యాయం చేయాలని మండల తహశీల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.



పునఃప్రతిష్టించిన ఆంజేయస్వామి విగ్రహం

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన

**రాయపోల్, మార్చి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పునర్ నిర్మించిన శ్రీహనుమాన్ దేవాలయంలో శ్రీఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమం మూడురోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం మధుసూదనందాస్వామి, వేద పండితులు శంకర్‌శర్మ ఆధ్వర్యంలో ముహూర్త సమయానికి శ్రీఆంజనేయ విగ్రహంతోపాటు నవ గ్రహ విగ్రహాలను శాస్త్రికంగా ప్రతిష్టాంచారు. విగ్ర హాల పునఃప్రతిష్టాపన జరిగిన మూడు రోజుల పాటు భక్తులకు హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి, విగ్రహాల పునఃప్రతిష్టకు సహకరించిన దాతలకు, గ్రామస్తులకు హనుమాన్ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రంజాన్ తోఫాలను అధికారులే పంపిణీ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు



మాట్లాడుతున్న అత్తు

**సిద్దిపేట రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు ఓట్లు దండుకునేందుకు గుట్టుచప్పుడు కాకుండా ముస్లింలకు రంజాన్ తోపాలను పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. గురువారం అయన సిద్దిపేట పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. రంజాన్‌పండుగ సందర్భంగా అధికారులు మాత్రమే ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించాలన్నారు. గ్రామాల్లో, మండలాల్లో రెవెన్యూ అధికారులు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు వార్డు అధికారులు మాత్రమే అందజేయాలని ఎలాంటి నాయకుల ఫోటోలు పెట్టొదన్నారు. కొందరూ తంజీం నాయకులు బిఆర్ఎస్ నాయకుల ఫోటోలు పెట్టి గుట్టు చప్పుడు కాకుండా టోకెన్లు అందిస్తూ రంజాన్ తోఫాలను అందిస్తున్నారని తెలిపారు. ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించడంలో తాము వ్యతిరేకం కాదని వాటిని బిఆర్ఎస్ నాయకులు అందజేయడం తప్పుగా భావిస్తున్నామన్నారు. ఎన్నికల అధికారులు దృష్టిసారించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, రషద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాతకు సత్కారం



సుజాతను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కాల్వ సుజాతను నాయకులు వంగరి నాగరాజు, చిదురి వినయ్‌కుమార్, కుర్తివాడ వీరేశం, రాజు తదితరులు గురువారం మార్యదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అర్యవైశ్యుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చైర్మన్ తెలిపినట్లు వారు తెలిపారు. అర్యవైశ్య కులంలోని నిరుపేదలందరికీ అండగా నిలుస్తానని పేర్కొన్నట్లు వివరించారు.

## ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు విషప్రచారం మానుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులు

**బెజ్జంకి, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంపై అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఅర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు మెట్ట నాగరాజు, మానాల రవి, దోనే వెంకటేశ్వరరావులు అన్నారు. గురువారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అధికారం చేపట్టి కేవలం వంద రోజులు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పార్టీపై పదేళ్ల అధికారం చేపట్టి అడ్డగోలుగా ప్రజలను దోచుకొని లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు నీతి వ్యాఖ్యాలు వల్లించడం సిగ్గుచేటన్నారు. 10 యేండ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విషప్రచారం చేయడం మానుకోవాలన్నారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## చిత్తశుద్ధితో ప్రజలకు వైద్య సేవలు అందించాలి

### డిఎం అండ్ హెచ్ఒ శ్రీనివాస్

**కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త :** కొండపాక పిహెచ్‌సిని డిఎం అండ్ హెచ్ఒ పుట్ట శ్రీనివాస్ గురువారం అకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన పిహెచ్‌సి నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అంకితభావంతో చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించాలని వైద్య సిబ్బ ందికి సూచించారు. మొదటి సారిగా డిఎం అండ్ హెచ్ఒ రావడంతో అయనకు పిహెచ్‌సి డాక్టర్ శ్రీధర్ అధ్వర్యంలో వైద్య సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి, పూల మొక్కను అందించారు.



డిఎం అండ్ హెచ్ఒను సన్మానిస్తున్న దృశ్యం

# కౌన్సిలర్ ఆంజనేయులపై దాడి హేయమైన చర్య

### మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి 28 ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్దతిలో పరిపాలన చేయాలి కానీ కార్యకర్తల మీద దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం 5వ వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు ఇంటిని కాంగ్రెస్ నాయకులు ముట్టడిని నిరసిస్తూ మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బుధవారం 5వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని, దీన్ని ఖండిస్తున్నామన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పానలో ఇలాంటి దాడులకు తావే లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రెండు టికెట్లు ఇవ్వనందుకు ఒకటే రోజు మూడు కండువాలు మార్చారన్నారు. రైతుల పంటలు ఎండుతున్న తరుణంలో పంటలను పరిశీలించి పంట నష్టం కింద రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రతిపక్షాలు ప్రజల పక్షాన ఉండి ప్రశ్నిస్తే దాడులు చేయిస్తారా, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ ఉండగా ధర్నా చేయడం సరికాదని, మెదక్ ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఇండులన నిర్మించి ఇస్తామని, రోడ్లు, మంచినీళ్ల సదుపాయం కల్పిస్తానని, హాస్పిటల్ కట్టిస్తానని మాట ఇచ్చారని, వాటిని నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అసత్యపు హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారన్నారు. అధికారంలో ఉన్నవారు దాడులు మానకపోతే బీఆర్ఎస్ పార్టీకి కూడా పెద్ద బలగం ఉందని, ఎన్నికల కోడ్ అనంతరం గొంతు విప్పి బయలుదేరి ప్రజల తరపున ప్రశ్నిస్తామన్నారు. దాడులు మానేసి మెదక్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఆలోచించాలని హితవు పలికారు. కౌన్సిలర్‌పై దాడిని నిరసిస్తూ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, జిల్లా ఎస్పీకి, ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో జెడ్పీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు మామిండ్ల ఆంజనేయులు, కిషోర్, శ్రీనివాస్, శంకరంపేట (ఆర్) జెడ్పీటీసీ మాధవి, రాజు, మండల పార్టీ అధ్యక్షులు రాజు, నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, శ్యామ్‌సుందర్, లింగం, సతీష్‌రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సాప సాయిలు, యాదగిరి, ప్రభాకర్, సాయాగౌడ్, రాజేశ్వర్‌రావు, సుధాకర్, అహ్మద్, కిషన్, బాలరాజు, రమేష్, హేమచంద్రం, వెంకట్, దశరథ్, నరేష్, నాగరాజు, నవీన్, పోచయ్య పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

## బార్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** న్యాయవాదుల సంఘం రాష్ట్ర బార్ కౌన్సిల్ అదేశాల మేరకు జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2024-25 కుగానూ గురువారం ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి ఏ.బాపు రావు తెలిపారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులుగా ఎస్.జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంతూరి సత్యనారాయణలు ఎన్నికయ్యారని తెలిపారు. ఉపాధ్యక్షులుగా కె.మహేష్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.వెంకటచారి, కోశాధికారిగా కె.బాబు, క్రీడలు, సాంస్కృతి కార్యదర్శిగా సి.హెచ్.రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల్లో న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని తెలిపారు. సహాయ ఎన్నికల అధికారులుగా బి.శివాజీగణేష్, కర్రోళ్ల శ్రీనివాసులు వ్యవహరించినట్లు తెలిపారు.

## ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాంచంద్రం

**రాయపోల్ మార్చి 28 ప్రభాతవార్త :** బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ రాంచంద్రంను నియమించినట్లు ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాంచంద్రం మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సహకరించిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావుకి, జిల్లా బిజెపి అధ్యక్షులు మోహన్‌రెడ్డికి, బాలేష్‌గౌడ్‌కి, విభూషన్‌రెడ్డికి, ఎస్సీ మోర్చా మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంకిడి స్వామికి, బిజెపి మండల అధ్యక్షులు రాజాగౌడ్‌కి, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## సాంకేతిక నైపుణ్యాల మెరుగుదల కోసం బీఈఎక్స్ఎల్‌తో గీతం అవగాహన

**పటాన్‌చెరు, మార్చి 27, ప్రభాతవార్త:** విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి గాను బీఈఎక్స్ఎల్ ఇండియా కన్సల్టింగ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం అవగాహన ఒప్పందం చేసుకొని, తమ వ్యూహాత్మక భాగాస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించాయి. గీతం హైదరబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సిఆర్ శాస్త్రీల సమక్షంలో ఈ అవగాహన కుదిరింది. గీతం-బీఈఎక్స్ఎల్ మధ్య సహకారం భారతీయ నిర్మాణ పరిశ్రమలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సీకరించడాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించడమే కాకుండా, సామర్థ్యాన్ని పెంచడం, జాప్యం లేదా, న్యాయాలను తగ్గించడం పై దృష్టి సారించింది. బీఈఎక్స్ఎల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లను సూట్‌ను ఉపయోగించి ఓపెన్ బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ ఇంటిగ్రేటెడ్ బీఐఎం వినియోగాన్ని ప్రోత్సహించడం, గీతం విద్యార్థులకు అవసరమైన డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ శిక్షణ అందించడం, అధునాతన బిఐఎం మెనేజ్‌మెంట్ టెక్నిక్‌లో పరిశోధనను ప్రోత్సహించడం ఈఎంవోయు లక్ష్యం. ఇందులో భాగంగా, స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బీఈఎక్స్ఎల్ మెనేజర్‌ను ఉపయోగించి నిర్మాణ నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ 5డి బీఐఎం పెరింట ఆ సంస్థ సీనియర్ కన్సల్టెంట్ మన్సూర్ ఆహ్మద్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు. నిర్మాణ పరిశ్రమలో బీఐఎం ప్రాముఖ్యత పరిశ్రమ భవిష్యత్తు కోసం దాని వినియోగం వంటి అంశాలను ఆయన వివరించారు. బీఐఎంను వినియోగించే విధానం, తద్వారా ఒనగూరే ప్రయోజనాలను అదే సంస్థ కన్సల్టెంట్ జి.సుప్రియ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్, అఖిలేష్ అతిథులను స్వాగతించి, జ్ఞాపికలతో సత్కరించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ నందిపాటీ సునిల్ వందన సమర్పణ చేశారు.

## మాస్టర్ ఆరేటర్ ఫైనల్స్‌లో విద్యార్థుల ప్రతిభ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 28, ప్రభాతవార్త:** మాస్టర్ ఒరేటర్ ఫైనల్స్‌లో సంగారెడ్డి విద్యార్థులు ప్రతిభ చాటారని నిర్వాహణ అధికారులు తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, తాండూర్ బ్రాంచిల ఫైనల్స్ బుధవారం వికారాబాద్‌లో నిర్వహించారని ఈఫైనల్స్‌లో సంగారెడ్డి నారాయణ బ్రాంచికి చెందిన విద్యార్ధినీ విద్యార్థులు ప్రతిభ చూపించారని, వారికి నిర్వాహకులు జి.ఎం.ఎజిఎంఎస్ఎస్‌టి హెడ్ పాల్గొన్నారు. సంగారెడ్డి బ్రాంచి ప్రిన్సిపల్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యాక్రమాలతో విద్యార్థులలో పోటీతత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న నీలం మధు ముదిరాజ్

## కాంగ్రెస్ అధిష్టానానికి రుణపడి ఉంటా

### కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, మార్చి 27, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంట్ సీటు కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు, అధిష్టానానికి రుణపడి ఉంటానని, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముధరాజ్ అన్నారు. బుధవారం మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పేరును ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిగి పుష్పగుచ్ఛం అందచేసి వారి ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధుముదిరాజ్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## మోడీని మూడోసారి ప్రధానిని చేయాలి

**నర్సాపూర్, మార్చి 28, ప్రభాతవార్త:** మోడిని మూడోసారి ప్రధాన మంత్రిని చేసేందుకు ఎంపి ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపిని గెలిపించినట్లైతే మళ్లీ మోడి మూడవసారి ప్రధానమంత్రి అవుతారన్నారు. అంతేగాక మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గోద రాజేందర్, కౌన్సిలర్ లు బుచ్చేష్‌యాదవ్, సంగసాని సురేశ్, ఎరుకలి యాదగిరి, లతరమేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ హన్మంతు వెంకటరమణారావు, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జీ బోర్‌వెల్ రాంరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నీరుడి చంద్రయ్య, నాయకులు దేవేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్‌శెట్కార్‌ను గెలిపించాలి: ఖేడ్ మైనార్టీ యువకులు

**నారాయణఖేడ్, మార్చి 28 ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్‌శెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మైనార్టీ కార్యకర్తలు ఎం.డి. ఫయజ్, ఎం.డి జబ్బర్, షెక్ సలామన్, ఎం.డి. సుమేర్, ఎండి.సజీద్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున సురేష్‌శెట్కార్ గతంలో జహీరాబాద్ ఎంపీగా, నారాయణఖేడ్ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు నారాయణఖేడ్ ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందని వారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ సురేష్ శెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణ మైనార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**చిన్నశంకరంపేట, మార్చి28, ప్రభాతవార్త:** పరిసారులు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని మండల వైద్యాదికారి సాయిసిందూ తెలిపారు. గురువారం మడూర్‌లోని గ్రామస్థులు కీళ్ల నోప్పులు, జ్వరంతో భాదతుండగా గ్రామంలో ప్రత్యేక వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఆయుర్వేద వైద్యురాలు హరిక 100మంది రోగులను పరీక్షించి వారికి మందులను అందించారు. నీటిని వేడిచేసి వడకట్టుకోని తాగాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది లలిత, అనురాధ, సూర్యకల, విజయ తదితరులు పాల్గొన్నారు.



మడూర్‌లో రోగులను పరీక్షిస్తున్న ఆయుర్వేద వైద్యురాలు హరిక

# సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలి : రఘునందన్‌రావు




మాట్లాడుతున్న రఘునందన్‌రావు

**నంగునూర్, మార్చి 28, ప్రభాతవార్త :** అన్నం పెట్టే రైతన్నను అదుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రాజెక్టులు కట్టించామని గొప్పలు చెప్పుకున్న బిఆర్ఎస్ నేతలదేనని బిజెపి మెదక్ పార్లమెంటు అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం నంగునూర్‌లో బిజెపి మండల స్థాయి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం నీళ్ల ఇస్తున్నామని చెప్పే నాయకులు నంగునూర్ మండలంలోని చివరి గ్రామం వరకు నీళ్ల అందేలా చూడాలన్నారు. అక్కెనపల్లి చివరి గ్రామాల్లో పొలాలు ఎండిపోయి రైతులు అందోళన గురువుతున్నారని తెలిపారు. మామఅల్లుళ్ల సెంటిమెంట్ గ్రామాలకు సాగునీరు అందకపోవడం బాధకరమన్నారు. 10 ఏళ్ల బంగారు తెలంగాణలో రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిసారించి రైతుల పంటలు ఎండకుండా చూడాల్సిన బాధ్యత వహించాలన్నారు. ప్రాజెక్టులు కట్టించామని చెపుతున్న కెసిఆర్, హరీష్‌రావులు చిల్లర పంచాయితీలు మానుకొని రైతన్నల కోసం ఆలోచించాలన్నారు. అభివృద్ధిలో అగ్రగామిగా నిలపామని చెప్పుకునే హరీష్‌రావు నియోజకవర్గం సిద్దిపేటలో మేడిపండులాగా ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టడం ఖాయమని తద్వారా రైతులకు సమ న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు బైరి శంకర్ ముదిరాజ్, వెంకట్రామ్‌రెడ్డి, యాదమల్లు, రజనీకర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, మల్యాల రాజు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రైతులతో రాజకీయాలు చేయడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి

**బెజ్జంకి, మార్చి 28, ప్రభాతవార్త :** వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే బిఆర్ఎస్ నాయకులు వారితో రాజకీయం చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన కాలంలో నమోదైన వర్షపాతం ప్రస్తుతం లేకపోవడంతోనే వర్షాలు కురవడం లేదని, దీనిని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై రుద్దడం సరికాదన్నారు. బిఆర్ఎస్ పాలనలో మంజూరు చేసిన నిధులను సంవత్సరాలు గడిచినా కనీసం నిర్మాణ పనులు చేపట్టని నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలో కమీషన్లు వచ్చే పనులను మాత్రమే త్వరగా పూర్తిచేసి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. గడిచిన ఎన్నికల ముందు అన్నపూర్ణ ప్రాజెక్టులోని నీటిమొత్తాన్ని రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్లకు తరలించినప్పుడు ఎందుకు మౌనం పాటించారో తెలపాలన్నారు. అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి డి7 కాల్వ ద్వారా మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ తన 40 ఎకరాల్లో ఉన్న ఫామ్ హౌస్‌కు అనుకూలంగా డి7 కాలువకు గండికొట్టి నీటిని మళ్లించుకోవడంపై మాజీ ఎమ్మెల్యే వివరణ ఇవ్వలన్నారు. రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, మార్చి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలో గురువారం సురేష్ కుమార్తె వివాహ వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. వివాహ వేడులకు హాజరైన చంద్రశేఖర్ రెడ్డిని సురష్ కుటుంబ సభ్యులు సాదరంగా స్వాగతం పలుకుగా నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిగంబర్‌రెడ్డి, గుండేరావు పాటిల్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు సిద్దారెడ్డి, శివాజీ పాటిల్, అశోక్, డీలర్ సంగ్రామ్, రాజు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**శివ్వంపేట, మార్చి28 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కృష్ణవేణి దంపతుల కూతురు శ్రావణి వివాహం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బుర్ర విజయలక్ష్మీ, వెంకటేష్‌గౌడ్ కుమారుడు సాయికిరణ్ గౌడ్‌తో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలోని జీఎస్ఎన్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ తాలూక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అలాగే శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు కె. సుదర్శన్‌గౌడ్, పెద్దపులి రవి, నాయకులు పులిమామిడి నవీన్‌గుప్త, నారాయణరావు, కల్లూరి ముత్యాలు పటేల్, కె. రవీందర్‌గౌడ్, కె. నర్సింహాగౌడ్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## కల్లూరి చందనను అభినందించిన యువ న్యాయవాదులు

**శివ్వంపేట, మార్చి 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కెహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు దంపతుల కూతురు కల్లూరి చందన ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న యువ న్యాయవాదులు వజ్జ హనుమంతు, సాయికిరణ్‌లు గురువారం కల్లూరి చందన, తల్లిదండ్రులు కీర్తన హనుమంతరావులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కీర్తన హనుమంతరావు ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని, వారి కూతురు చందన ఉన్నతమైన డాక్టర్ చదువును పూర్తి చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని న్యాయవాదులు వజ్జ హనుమంతు, సాయికిరణ్ మాట్లాడుతూ అన్నారు.

## పేదింటి వివాహానికి పుస్తెలు, మెట్టెలు బహూకరణ

**శివ్వంపేట, మార్చి 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లట్ల గ్రామానికి చెందిన మంగలి బలరాం, పద్మ దంపతుల కూతురు అరుణ వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారు గంగాధర్ సంతోష దంపతులు హాజరై గురువారం పుస్తెలు, మెట్టెలు బహూకరించడం జరిగింది. అడిగిన వెంటనే కాదనకుండా ఆడపిల్లల పెళ్లిళ్లకు అన్నయ్యగా నిలుస్తూ అనేక మందికి పుస్తె మెట్టెలు అందజేస్తున్న బండారు గంగాధర్ సంతోష దంపతులను ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జాఫర్, బీజేఆర్ఎస్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, మెదక్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగలి స్వామి, బోరబండ మల్లయ్య, మంగలి వెంకటనారాయణ, వెంకటేశం, అశోక్, బండారి ప్రవీణ్, సంతోష్, పెద్దపులి సతీష్, క్రాంతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధుకు టికెట్ కేటాయింపు హర్షణీయం

**పాపన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం పట్ల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. నీలం మధును భారీ మెజార్టీలో పార్లమెంట తలుపుల తట్టేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే

**పాపన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త:** మెదక్ మాజీ జడ్పీటిసి సభ్యులు, తాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు ఇంటిపై దాడి చేయడాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాసామ్యవాదులు, మేదావులు ముక్త కంఠంతో దాడిని ఖండించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి సూచించారు.

## బిఆర్ఎస్ నాయకుల వల్లే కాంగ్రెస్‌లో చేరాను



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త :** ఎంపిపి ర్యాగళ్ల సుగుణ ఇతర ఎంపిటీసీలను పట్టించుకోలేదని, నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే అమెపై అవిశ్వాసం పెట్టి తొలగించినట్లు ఎంపిటీసి మంచాల అనసూయ అన్నారు. గురువారం ఎంపిపి అవిశ్వాస తీర్మానం అనంతరం ఆమె కాంగ్రెస్ పార్టీలో చెరగా కుకునూరుపల్లి, కొండాపాక రెండు మండల పార్టీ అధ్యకులు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, వాసరి లింగరావు ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె, ఎర్రవలి ఎంపిటీసి విరుపాక ప్రణవితో కలిసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు ఆమె తెలిపారు. వారి ఇబ్బందులకు గురి చేయడం వల్లనే తను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించారు. ఎంపిపి ఇతర ఎంపిటీసిలకు ఎన్నడు సరైన గుర్తింపు నివ్వలేదన్నారు. మండల సమావేశంలో తప్ప మమ్మల్ని ఎప్పుడు కలిసి మాట్లాడిన సందర్భాలు లేవని తెలిపారు. మండలంలో మిగిలిన ఎంపిటీసిలు అందరు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతారని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల నరేందర్, మంచాల చిన్న శ్రీనివాస్, బొడపట్ల ఐలం, ఉపేందర్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, రెడ్డమైన రవీందర్, ప్రభాస్, అంజనేయులు, మల్లేశం పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**కంది, మార్చి 28, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కలివేముల గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ పి విజయ్‌కుమార్ కథనం ప్రకారం... మండలంలోని కలివేముల గ్రామానికి చెందిన చల్మేటి మల్లారెడ్డి (48) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. వ్యవసాయ పనిలో భాగంగా వ్యవసాయ పనుల్లో భాగంగా పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కి విద్యుత్ వైర్లు సరిచేస్తున్న తరుణంలో ప్రమాదావశాస్తు కరెంటు షాక్ తగలడంతో మృతి చెందినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ వివరించారు.